

9వ వార్డులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అక్కరమాని విజయనిర్మల



23వ వార్డులో మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, గుడ్ల సత్యారెడ్డి



15వ వార్డు వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు అందిస్తున్న నడింపల్లి కృష్ణంరాజు



హెచ్‌బీ కాలనీలో మహిళలకు పండ్లు, రొట్టెలు అందజేస్తున్న అక్కరమాని వెంకటరావు, అప్పారి గిరిబాబు

మహానేత వైఎస్సార్‌కు మనసారా నివాళి

- ఘనంగా రాజన్న జయంతి వేడుకలు
- వాడవాడలా సేవా కార్యక్రమాలు

నియోజకవర్గంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని వార్డుల్లో వైఎస్సార్ విగ్రహాలు, చిత్రపటాలకు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్పొరేటర్లు, అభిమానులు, ప్రజలు పూలమాలలు వేసి మనసారా నివాళులర్పించారు. వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ఆరిలోవ: జీవీఎంసీ 9వ వార్డు జోడుగుళ్లపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పేదలకు వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. కార్పొరేటర్ స్వాతి, వైఎస్సార్‌సీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

- 12వ వార్డు చినగదిలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు బియ్యం పంపిణీ చేశారు. పార్టీ నాయకులు సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, ముద్దాడ పాపారావు, పి.ఐ.బాలరాజు, జ్యోతి ప్రకాష్, దూలి రఘు, హుస్సేన్, సంతోష్, శ్రావణి, మీనాక్షి, కనకరాజు, మోహన్ పాల్గొన్నారు.
- 13వ వార్డు ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణాపురంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గ్రామాభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. దీన్ని కార్పొరేటర్ కెల్ల సునీత ప్రారంభించారు. శంకర్ ఫౌండేషన్ వైద్యులు 120 మంది పేదలకు కంటి వైద్య పరీక్షలు చేశారు. 20 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, గ్రామ సంఘం నాయకుడు కెల్ల సత్యనారాయణ, గ్రామ అధ్యక్షుడు వంకర బాబూరావు, కాకర గోవింద్, సూరిబాబు, వెంకటేశ్వరరావు, వీరబాబు, శ్రీధర్, శంకర్ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

23, 15 వార్డుల్లో..

మద్దిలపాలెం: జీవీఎంసీ 23వ వార్డు మద్దిలపాలెంలో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి గుడ్ల సత్యారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చైతన్యనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి కార్పొరేటర్ గుడ్ల విజయసాయి పూలమాల వేసి నివాళులర్పించారు. 200 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం కాస్మో లైఫ్ యూనివర్సల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

- జీవీఎంసీ 15వ వార్డు హెచ్‌బీ కాలనీలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ నడింపల్లి కృష్ణంరాజు ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు మరియదాసు, పెద్దిరెడ్ల నూకరాజు, కర్రి శ్రీనివాస్, సూరిశెట్టి సన్యాసిరావు, రాజశేఖర్ రాజు, రవణమ్మ, రాజేష్, కాళ్ల లత, మారడి వేళంగణి తదితరులు పాల్గొన్నారు.
- 15వ వార్డు హెచ్‌బీ కాలనీలో కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, మున్సిపల్ లీగల్ కౌన్సిల్ సభ్యుడు అప్పారి గిరిబాబుల ఆధ్వర్యంలో ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు కేక్ కట్‌చేసి మహిళలకు చీరలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. పార్టీ వార్డు అధ్యక్షుడు పీలా వెంకట్, నరాల సత్తిబాబు, వెంకటలక్ష్మి, గొలగాని త్రినాథరావు, నారాయణరావు, సత్యనారాయణ, మరియమ్మ పాల్గొన్నారు.

స్ఫూర్తిప్రదాత వైఎస్సార్

ఎంవీపీకాలనీ: జీవీఎంసీ 17వ వార్డులో కార్పొరేటర్ గేదెల లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పెదవాల్తేర్ గాంధీ కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి నాయకులకు పంచిపెట్టారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించిన మహానేత వైఎస్సార్ స్ఫూర్తితో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు విజయనిర్మల తెలిపారు. 20వ వార్డు కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, పార్టీ నాయకులు గేదెల నాగరాజు, సుబ్రహ్మణ్యం, అప్పలరెడ్డి, సత్యవతి, జోషిలా తదితరులు పాల్గొన్నారు.



బీచ్ రోడ్డులోని శాంతి ఆశ్రమంలో పిల్లలకు భోజనం అందిస్తున్న సురేష్‌బాబు

- వైఎస్సార్‌సీపీ 18వ వార్డు ఇన్‌చార్జి పుక్కళ్ల ధనలక్ష్మి ఆధ్వర్యంలో లెబన్‌హిల్స్ మానసిక వికలాంగ పాఠశాల విద్యార్థుల సమక్షంలో వేడుకలు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకుడు అక్కరమాని వెంకటరావు కేక్ కట్‌చేసి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకుడు మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.
- వైఎస్సార్‌సీపీ 19వ వార్డు ఇన్‌చార్జి సూరాడ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వాసవానిపాలెంలోని వైఎస్సార్ విగ్రహానికి అక్కరమాని వెంకటరావు పూలమాల వేసి నివాళులర్పించారు. సూరాడ దాసు, పండరీబాయ్, ఎల్లాజీ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి

ఏయూక్యాంపస్: పేదల పెన్నిధిగా, సంక్షేమానికి నిలువెత్తు చిరునామాగా వైఎస్ రాజశేఖరరెడ్డి నిలుస్తారని వైఎస్సార్‌సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల అన్నారు. 20వ వార్డు పెదవాల్తేరులోని వైఎస్సార్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళి అర్పించారు. స్థానికులు, పారిశుధ్య కార్మికులకు పండ్లు అందజేశారు. కార్పొరేటర్ మువ్వల లక్ష్మి, పార్టీ నాయకులు మువ్వల సురేష్, మద్ది పోలిరెడ్డి, రమాదేవి పండరీబాయి, కాగితాల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

- 20వ వార్డు పెదవాల్తేరు గాంధీ సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి స్థానికులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కాగితాల రవికిరణ్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మద్ది పోలిరెడ్డి, పిడింట్ల శంకర రెడ్డి, కాగితాల సత్యనారాయణరెడ్డి, పలికిల నీలరెడ్డి, వాకాడ బాపిరెడ్డి, రమాదేవి, దాసరి పండరి బాయి, మాదు మంగరాజు, నాగమ్మ, రంగాల శివ, చిల్లా సీతారామ్ రెడ్డి, రవికుమార్, వార్డు నాయకులు పాల్గొన్నారు.



బీచ్ రోడ్డులోని వైఎస్సార్ విగ్రహం వద్ద పారిశుధ్య కార్మికులకు బియ్యం, చీరలు అందజేస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల

పేదలకు బియ్యం, వస్త్రాల పంపిణీ

బీచ్‌రోడ్డు: బీచ్ రోడ్డులోని మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ తూర్పు సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల ఆధ్వర్యంలో టీటీడీ చైర్మన్, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి చేతుల మీదుగా పారిశుధ్య కార్మికులు, పేదలకు బియ్యం, వస్త్రాలు పంపిణీ చేశారు.

- డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీచ్ రోడ్డులోని శాంతి ఆశ్రమంలో ట్రస్ట్ చైర్మన్ కులిడి సురేష్‌బాబు కేట్ కట్‌చేసి పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఆశ్రమంలో పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కుంచాల హనుమంతరావు, శ్రీనివాసరాజు, ఉమ, రమేష్, ప్రతాప్ రాజు పాల్గొన్నారు.
- 22వ వార్డులో వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు పీతల గోవింద్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి అక్కరమాని విజయనిర్మల కేక్ కట్‌చేసి చిన్నారులకు పుస్తకాలు, స్వీట్లు అందజేశారు. పీతల మహేష్ తదితరులు పాల్గొన్నారు.
- 10వ వార్డు రవీంద్రనగర్, న్యూశాంతినగర్‌లో మాజీ కార్పొరేటర్ జగ్గుపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి వైఎస్సార్‌సీపీ నాయకుడు అక్కరమాని వెంకటరావు కేక్ కట్‌చేశారు. పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మొల్లి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.
- 11వ వార్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మోహనరావు, షాకినా, సూరిబాబు, మూర్తి, బోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.



13వ వార్డులో నేత్ర వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ కెల్ల సునీత



వేమన మందిరం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అక్కరమాని విజయనిర్మల, పల్లా అప్పలకొండ, పల్లా దుర్గారావు

28వ వార్డులో..

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డులో కార్పొరేటర్ పల్లా అప్పలకొండ, వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించారు. వేమన మందిరం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి ముఖ్య అతిథి అక్కరమాని విజయనిర్మల పూల మాల వేసి నివాళులర్పించారు. తోటపల్లి శ్రీనివాస్, బొండడా వెంకటరావు, వర్రీ నాగమణి, సంపంగి సురేష్ పాల్గొన్నారు.



19వ వార్డులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటరావు తదితరులు



17వ వార్డులో పండ్లు పంపిణీ చేస్తున్న విజయనిర్మల తదితరులు



పెదవాల్తేరు గాంధీ సెంటర్‌లో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న స్థానికులు, అభిమానులు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

ఏయూక్యాంపస్: ఏయూలోని వైఎస్సార్ విగ్రహం వద్ద టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి కేక్ కట్‌చేసి వేడుకలు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పంచకర్ల రమేష్‌బాబు, విద్యార్థి విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ రెల్ల జానకీరామ్, విశాఖ విద్యార్థి విభాగం అధ్యక్షుడు నమ్మి లక్ష్మణ్, ఏయూ నాయకులు నిషేక్, జగన్, నిఖిల్, డాక్టర్ బి.వి.రమణారెడ్డి, రామచంద్ర, త్రినాథ్‌రెడ్డి, రాంబాబు, లక్ష్మణ్‌రెడ్డి, మంగరాజు, వైఎస్సార్ అభిమానులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



ఏయూలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

క్లుప్తంగా

‘ప్రజాసంకల్ప యాత్ర’ పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి

ఏయూ క్యాంపస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గతంలో చేసిన ప్రజాసంకల్ప యాత్రను పుస్తక రూపంలో ఆంధ్రా యూనివర్సిటీ రాజనీతి శాస్త్ర విభాగం ఆచార్యుడు డాక్టర్ పేటేటి ప్రేమానందం తీసుకొచ్చారు. దీనిని శనివారం టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్ర వ్యాప్తంగా సాగిన ప్రజాసంకల్ప యాత్రకు సంబంధించిన సమస్త సమాచారాన్ని అందించే పుస్తకంగా దీనిని రచయిత తీర్చిదిద్దారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో ఎంపీ జీవీఎల్ పర్యటన



పోలీసులతో మాట్లాడుతున్న ఎంపీ జీవీఎల్

ఏయూక్యాంపస్: రాజ్యసభ సభ్యుడు జి.వి.ఎల్.నరసింహారావు ఆరిలోవలో వివిధ ప్రాంతాలను శనివారం సందర్శించారు. ముందుగా ఆరిలోవ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, అక్కడ అందుతున్న వైద్య సేవల గురించి వైద్యాధికారి అనితను అడిగి తెలుసుకున్నారు. ఆశ వర్కర్ తో మాట్లాడి వారికి ఇస్తున్న వేతనాలు, విధుల గురించి అడిగారు. అనంతరం ఆరిలోవ పోలీసు స్టేషన్‌ను సందర్శించి శాంతి భద్రతలపై సీఐ సోమశేఖర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు అందుతున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, తూర్పు ఇన్‌చార్జి మురళీ మోహన్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ వద్దే నాగరాజు, మండలాధ్యక్షుడు సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

మదిని దోచిన చిత్ర గీతాలు



చిత్రగీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

దాబాగార్డెన్స్ : నగరానికి చెందిన శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ×ప్రేమ బృందావనం×పేరిట సినీ సంగీత విభావరి నిర్వహించారు. రాము, రమణి పాడిన ముందరున్నా చిన్నదాన్ని.. సింగర్ రాజు, కవిత పాడిన నిలగిరి చల్లన.. ఏవీ నాగేశ్వరరావు, సాత్విక పాడిన పూజలకు వేళాయెరా.., హేమంత్, సుజాత పాడిన కొత్తగా రెక్కలొచ్చినా.., అభినయ, కందర్ప రాధ పాడిన కొంతకాలం కొంత కాలం.., నెహ్రూ పాడిన వివాహ భోజనంబు వంటి ప్రజాదరణ పొందిన చిత్ర గీతాలు ప్రేక్షకులను అలరించారు. ముందుగా కళా రంగ ప్రముఖుడు కొణతాల రాజు, ఫణి స్వామి కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఘంటసాల క్రీడా సాంస్కృతిక సంఘం వ్యవస్థాపకుడు చెన్నా తిరుమలరావు, సోషల్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి, ప్రముఖ వ్యాఖ్యాతలు పి. రాజేంద్రప్రసాద్, పి. అభిషేక్, విజయరమణి, సంస్థ గౌరవ అధ్యక్షుడు జేఎంఆర్ నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

మహారాణిపేట: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని అధికారులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి(డీఎంహెచ్‌వో) డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆదేశించారు. రేసవానిపాలెంలోని శాఖ కార్యాలయంలో శనివారం పలు జాతీయ కార్యక్రమాలపై ఆయన జూమ్ మీటింగ్, టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశముండటంతో అధికారులు తగని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ నెల 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీలు, సమావేశాలు నిర్వహించాలని సూచించారు. కుటుంబ నియంత్రణ, తాత్కాలిక పద్ధతులు, గర్భనిరోధక మాత్రలు, శాశ్వత పద్ధతుల్లో వ్యాసెక్టమీ, ట్యూబెక్టమీ పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్ర బాబు, నోడల్ అధికారి డాక్టర్ ఎస్.రమారెడ్డి, డాక్టర్ కృష్ణవేణి, తులసి, జిల్లా మీడియా విస్తరణాధికారి బి.నాగేశ్వరరావు, ఇతర ప్రోగ్రాం అధికారులు మరియమ్మ, హర్ష, శారద, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధులపై సమీక్షిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు

రైలు కిందపడి యువకుడి మృతి



విశాఖ రైల్వే స్టేషన్‌లో గుర్తు తెలియని యువకుడి మృతదేహం

తాటిచెట్లపాలెం: విశాఖ రైల్వే స్టేషన్‌లో శనివారం రైలు కిందపడి గుర్తు తెలియని ఒక యువకుడు మృతిచెందాడు. గవర్నమెంట్ రైల్వే పోలీసులు తెలిపిన వివరాలిలా.. విశాఖ రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నం.4లో పూరి–తిరుపతి రైలు వెళ్లిన అనంతరం శనివారం ఉదయం సుమారు 4.30 గంటలకు గుర్తు తెలియని యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి వయసు సుమారు 25 నుంచి 30 ఏళ్లు ఉంటుంది. నలుపు రంగు టీషర్ట్, నలుపు రంగు జీన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. యువకుడి వద్ద జూలై 6న అన్నవరం నుంచి విశాఖపట్నం వరకు తీసుకున్న జనరల్ టికెట్ మాత్రం ఉంది. మరే ఇతర ఆధారాలు లేవు. జీఆర్పీ సీఐ కోటేశ్వరరావు సూచనల మేరకు ఎస్‌ఐ మధుసూదనరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి సమాచారం తెలిసిన వారు విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లోని జీఆర్పీ స్టేషన్ వద్ద స్వయంగా గానీ లేదా 0891–2882910, 94934 74582 నంబర్లలో గానీ తెలియజేయాలని ఎస్‌ఐ కోరారు.

13, 14 తేదీల్లో ప్రతిభా పోటీలు

దాబాగార్డెన్స్ : మిరాకిల్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 13, 14 తేదీల్లో కళా ఉత్సవ్ పేరిట ప్రతిభా పోటీలు నిర్వహించనున్నట్టు అకాడమీ డైరెక్టర్ మహ్మద్ షకీల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయం వేదికగా ఆ రెండు రోజులు సాయంత్రం 4.30 నుంచి రాత్రి 8.30 గంటల వరకు పోటీలు ఉంటాయని చెప్పారు. శాస్త్రీయ నృత్యం, కూచిపూడి, జానపద నృత్యం, వెస్టర్న్ డ్యాన్స్, సినిమా పాటలు, మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంటల్, డ్రాయింగ్, పెయింటింగ్, పిల్లలకు ఫ్యాన్సీ డ్రెస్, పెద్దలకు వస్త్రాలంకరణ, గెటప్స్ పోటీలు ఉంటాయని చెప్పారు. పోటీలో పాల్గొనదలిచే వారు 9966485335కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలో చేరిన అంజయ్యనగర్ యువత

ఎంవీపీకాలనీ: జీవీఎంసీ 18వ వార్డు అంజయ్య నగర్‌కు చెందిన పలువురు యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఎంవీపీ కాలనీలోని పార్టీ తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు పార్టీలో చేరారు. పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. 2024 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం విలువైన సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారంజక పాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు. చిత్తశుద్ధితో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో శంకరరావు, శ్రీను, గుంజా దుర్గారావు, వెంకటేష్, సంతోష్, రమణ, కృపాకరరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



యువకులకు వైఎస్సార్‌సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న అక్కరమాని

సవాళ్లను అధిగమించి ముందుకు..

- ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా
- ఘనంగా ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ అన్ని అడ్డంకులు, సవాళ్లను అధిగమించి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని సంస్థ ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా అన్నారు. సింహాద్రి ఎన్టీపీసీ పరిపాలన భవనంలో శనివారం నిర్వహించిన సింహాద్రి ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన కేక్ కట్ చేసి ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిన్హా సంస్థ పురోభివృద్ధిలో ఉత్తమ పనితీరును ప్రదర్శించిన సంస్థ ఉద్యోగులు, కార్మిక వర్గాలను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా 2022–23లో సింహాద్రి ఎన్టీపీసీ ఎంవోయూ లక్ష్యాలను సాధించినందుకు ప్రశంసించారు. 2023–24లో నిర్దేశించిన మైలురాయిని చేరుకునేందుకు ఉద్యోగులు నూతనోత్సాహంతో కష్టించి పనిచేయాలని కోరారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా స్వచ్ఛత పక్వాడా, అంతర్జాతీయ యోగా దినోత్సవ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ల్యాబ్, వీధి దీపాలు ప్రారంభం

ఈ సందర్భంగా తానాం ఎంజేపీఏపీబీసీ పాఠశాలలో సంస్థ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ల్యాబ్, వాడచీపురుపల్లి శివారు పోలిరెడ్డిపాలెం, రావాడలో సీఎస్సార్ నిధులు రూ.13.61 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 44 ఎల్‌ఈడీ సోలార్ దీపాలను సిన్హా ప్రారంభించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడానికి సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. సింహాద్రి ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్‌హెచ్‌ఏఐ బృందం తరఫున విజయవాడ ప్రాంతీయ అధికారి ఆర్.కె.సింగ్ సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సిన్హాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగ్ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రాజెక్టులకు నిరంతరం ఎన్టీపీసీ బూడిదను సరఫరా చేసి సకాలంలో అనేక రహదారులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో అమలు జరుగుతున్న ఎన్‌హెచ్‌ఏఐ రహదారి ప్రాజెక్టులకు సింహాద్రి ఎన్టీపీసీ 130 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ బూడిద సరఫరా చేసిందని సింగ్ చెప్పారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో వీపీజీ చీఫ్ జనరల్ మేనేజర్ బి.రామారావు, సీపీజీ–3 చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్.గోవిందరాజన్, ఆపరేషన్ జీఎం డీపీ పాత్ర, దీపికా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజూ సిన్హా, హెచ్‌వో హెచ్ఆర్ రుమాడిశర్మ, సీఐఎస్ఎఫ్ డీసీ వి.కె.ప్రభాకర్, పలువురు ఉన్నతాధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా

తండ్రిపై కొడుకు దాడి

మర్రిపాలెం: కంచరపాలెం ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ కొడుకు తండ్రిపై దాడి చేసిన ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలిలా.. జ్ఞానాపురం దయాల్‌నగర్‌లో బి.నాగరాజు కుటుంబంతో కలిసి నివసిస్తున్నాడు. అతడి కుమారుడు ధనుష్‌కుమార్ తరచూ మద్యం తాగి ఇంటికి వచ్చి డబ్బుల కోసం గొడవలు పడుతూ ఉంటాడు. ఈ నెల 5న రాత్రి 11 గంటలకు తాగివచ్చి తండ్రిని డబ్బులు అడగ్గా.. లేవని చెప్పడంతో ఒక్కసారిగా దాడికి పాల్పడ్డాడు. అడ్డు వచ్చిన తల్లిని, మిగతా కుటుంబ సభ్యులను తిట్టాడు. తండ్రికి బుగ్గపై గాయం కావడంతో కేజీహెచ్‌లో చికిత్స పొందాడు. శనివారం రాత్రి కంచరపాలెం పోలీస్ స్టేషన్‌లో తండ్రి నాగరాజు ఫిర్యాదు చేయడంతో సీఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో ఎస్‌ఐ దివ్యభారతి కేసు దర్యాప్తు చేపట్టారు.